

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు

# నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 08:** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఉద్యోగి మోహన్‌కు కలెక్టర్ ప్రశంస





**కొత్తగూడెం కలెక్టరేట్ ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖ ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రశంసలు వర్షం కొనసాగుతుంది. నీతి అయోగ్ సంస్థ ద్వారా సంపూర్ణత అభియాన్‌లో వంద శాతం ప్రగతి సాధించినందుకు విద్యా శాఖ జిల్లా కో ఆర్డినేటర్ లకు కలెక్టర్ ఇటీవల ప్రశంసా పత్రాలు అందజేశారు. జులై 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఆధార్ క్యాంపు లను విజయవంతంగా నిర్వహించారు. ఈ క్యాంపు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన వారికి శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ తన చాంబర్లో ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యాశాఖ ఉద్యోగి భూక్యా మోహన్ తన విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తారు. కలెక్టర్, మోహన్ పని విధానాన్ని గుర్తించి శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ప్రశంసా పత్రాన్ని ఇటీవల మరణించిన మా అమ్మ భూక్యా కౌసల్య కు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రశంసా పత్రంతో తన విధుల పట్ల ఇంకా బాధ్యత పెరిగిందని మోహన్ అన్నారు


# నవభూమి

## జిల్లా అనుబంధం

09 ఆగస్టు,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in




## మహిళా కండక్టర్‌పై మేనేజర్

# దురుసు ప్రవర్తన

- మణుగూరులో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన






**మణుగూరు ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** మహిళా కండక్టర్ పై దురుసుగా ప్రవర్తించిన మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ పై నిరసన తెలుపుతూ ఆర్టీసీ డిపో గేటు ముందు బైఠాయించిన ఆర్టీసీ కార్మికులు. తమపై తప్పుడు ఆరోపణలతో తన చాంబర్ కి పిలిపించి మహిళా కండక్టర్ పై వ్యంగ్యంగా మాట్లాడిన డిపో
మేనేజర్ ని వెంటనే మణుగూరు డిపో నుంచి పంపించేయాలని డిమాండ్ చేశారు. బస్సులో జరిగిన సంఘటన గురించి తెలుసుకోకుండా ప్రయాణికులు చెప్పిన వాదనతో తమపై దురుసుగా ప్రవర్తించడం బాధాకరంగా ఉందని ఉద్యోగులు ఆరోపించారు. ఓ కండక్టర్, ప్రయాణికులకి జరిగిన సంఘటన పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఆర్టీసీ డిఎం ఉద్యోగులపై మండిపడటం సరికాదని పేర్కొన్నారు. మహిళా కండక్టర్ కొత్తగా విధుల్లోకి వచ్చిన సంగతి తెలిసి కూడా డిఎం మహిళా ఉద్యోగిపై ప్రవర్తించిన తీరు అభ్యంతరకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనను ఆర్టీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్నార్ వరకు తీసుకువెళ్తామని నిరసన వ్యక్తం చేసిన ఆర్టీసీ ఉద్యోగులు మీడియాకు తెలిపారు. ఆందోళనకు సంబంధించి వివరణ ఇవ్వవలసిందిగా డిపో మేనేజర్ ని కోరగా మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్లే బస్సుల్లో రిక్వెస్ట్ స్టాప్ గా తోగూడెం, లక్ష్మీపురం గ్రామాలను పరిగణలోకి తీసుకోవాల్సిందిగా డ్రైవరు కండక్టర్లకు ఇప్పటికే చెప్పడం జరిగిందన్నారు. ఓ ప్రయాణికుడు ముందు స్టేజికి టికెట్ కొట్టించుకొని లక్ష్మీపురంలో దిగేందుకు ప్రయత్నించగా సహకరించని డ్రైవరు కండక్టర్లు విషయాన్ని తప్పు దోవ పట్టించి ఆందోళన చేస్తున్నారని తెలిపారు

## జవహర్ లిఫ్ట్ ఎత్తిపోతల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

# ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవం

■ సభ్యులుగా కే రామ్ నారాయణ, ఎన్ వెంకటరావు

**ఖమ్మం, నవభూమి ఆగస్టు 7:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ, యూనియన్ సీనియర్ నాయకులు, ఆంధ్రజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నుండి రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఐజేయు నూతన సభ్యులను జెడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో సంఘ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంఘాన్ని బలోపేతం చేయడం కోసం మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐజేయు నూతన సభ్యులు నలజాల వెంకటరావు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్లో తనకు అవకాశం కలిగించడం పట్ల జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, ఖమ్మం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఖమ్మం సిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి



శ్రీనివాసరావు, నంచర్ల జనార్దన చారి , కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, వేదగిరి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావు, డిడి రమేష్, రాజారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆలస్యం అప్పారావు, చెరుకూరి గోపాలరావు, మేడి రమేష్, డెస్క్ జర్నలిస్టు నాయకులు పోటు శ్రీనివాస్, గోసుల నాగేశ్వరరావు, సాక్షి రామారావు, ఉపేందర్, సుమన్ టీవీ ఉమ్మడి జిల్లా బ్యూరో రామకృష్ణ, ఖమ్మం టీవీ శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి నాగేశ్వరరావు, కుమార్, ఫోటో జర్నలిస్టు రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐజేయు నూతన సభ్యులను శాలువాలతో సత్కరించి బొకేలతో అభినందనలు తెలిపారు.

# 12న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

## అపోలో హోమ్ కేర్‌లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 08 :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 12న మంగళవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో హోమ్ కేర్‌లో హోమ్ కేర్ నర్సులు 30, ఖాళీలకు గాను జిడిఏ., ఎంపిహెచ్ డబ్ల్యూ., డిపిహెచ్ఎంఎ., జిఎన్ఎం. అర్హత గల వారు, నర్సింగ్ సూపర్వైజర్ 2 ఖాళీలకు గాను జిఎన్ఎం., పీబిఎస్సి., బీఎస్సీ/ఎంఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు, బిఐయో మెడికల్ ఎగ్జిక్యూటివ్ 2 ఖాళీలకు గాను బీటెక్ బయో మెడికల్ అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 42 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 34 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

# కన్నుల పండువగా శ్రావణ కుంకుమ పూజ



**గార్ల, నవభూమి, ఆగస్టు 8:** వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని గార్ల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవార లక్ష్మి సహస్ర నామ కుంకుమ పూజను మహిళలు కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత వరలక్ష్మి అమ్మ వారిని తిరుమంజన చేసి ఆలయ మండపం లో ప్రతిష్ఠింపజేయగా ఆలయ వంశపారంపర్య అర్చకుడు కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాలు వల్లిస్తున్నగా మహిళలు కుంకుమ పూజ జరిపారు. అమ్మ వారికి గార్ల కు చెందిన ఊరుగొండ పాండు, కళ్యాణి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా బోనగిరి విజయలక్ష్మి, పుల్లఖండం కవిత, కొదుమూరి లక్ష్మీ శ్రావణి, చందా సంధ్యా, భూక్యా రాణి పాల్గొన్నారు. కాగా మండలం పరిధిలోని సీతంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో బుడిగ శ్రీదేవి, జబ్బా విజయ,కందెరబోయిన హేమలత, పగడాల ఉమా, పగడాల వెన్నెల, సాధుల మౌనిక,బానోతు రుక్మిణీ, లలిత కుమారి, సూరపు రెడ్డి రమ్య, శెవ్వగాని ఉమాలు పాల్గొని వ్రతం నిర్వహించారు.

# గురుకుల పాఠశాలలో టీచర్ పోస్ట్ భర్తీకి ఆహ్వానం

**కొత్తగూడెం ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం పాల్వంచ లో టీజీటీ.జనరల్ సైన్స్ విభాగంలో (మహిళా ఉపాధ్యాయురాలు) భర్తీ కోసం ఆహ్వానించారు. దరఖాస్తుదారులు సంబంధిత డిగ్రీ, బీఈడీ, కనీసం మూడు (3) సంవత్సరాల బోధన అనుభవం కలిగిన సర్టిఫికెట్లతో పాల్వంచ బుల్లూరిగూడ మైనారిటీ బాలికల పాఠశాలలో సోమవారం సాయంత్రం 4:00 లోపు అందజేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హీన్ బేగం ఓ ప్రకటనలో తెలిపారు.

# బీహార్‌లో ఓట్ల తొలగింపును నిరసిస్తూ సిపిఎం రాస్తారోకో

**గార్ల, నవభూమి, ఆగస్టు 8:** బీహార్ రాష్ట్రం లో జరగబోయే ఎన్నికల్లో ఓట్ల తొలగింపును నిరసిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం గార్లలో పార్టీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించడంతో పలు వాహనాల రాకపోకలకు అర్ధ గంట సేపు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు మాట్లాడుతూ 65 లక్షల ఓట్లను తొలగించి అక్రమ మార్గాల ద్వారా అధికారం కోసం బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఓట్ల తొలగింపు అంశం పై పార్లమెంట్ లో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టు బట్టగా, చర్చించడం కుదరదని పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం సరైనది కాదని విమర్శించారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్ర,కర్ణాటక మాదిరిగానే బిహార్ లో కూడ భారీ ఎత్తున ఓటర్ల ను తొలగించి ఎన్నికలలో లబ్ది పొందేందుకు ఎన్డీఏ కూటమి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ఓట్ల తొలగింపు అంశంపై వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు సైతం బిహార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని



ఆదేశించిందని చెప్పారు.రాజ్యాంగానికి విరుద్ధంగా ఓట్ల ను తొలగించిన అంశం పై న్యాయ స్థానం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరస్వామి,మల్లెల నాగమణి ,షేక్. మౌలానా, భాగం లోకేశ్వరావు, అలవాల. రామకృష్ణ, ఎస్.నాగరాజు, జీ.వీరభద్రం, బాల నాయక్, ఉమావతి,యం. అశోక్, డి.ప్రవీణ్ కుమార్, మల్లయ్య, సర్వర్, రమేష్, రాము, ప్రసాద్, శ్యాం, రాజేష్, వెంకటేష్, అంజయ్య పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచా అమృతాభిషేకం





**పాల్వంచ టౌన్ ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి ) లో శుక్రవారం దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచా అమృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళ తాళాలకు దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద నుండి అమ్మవారికి పంచామృతాలు, పసుపు,కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం, పంచ హారతులు, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయం లోని శ్రీ సరస్వతి, అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచా అమృతములతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు,సందుపట్ల రమ్య దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. నేడు పెద్దమ్మ తల్లి దేవాలయంలో చండీ హోమం శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హోమం శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ చండీ హోమం నిర్వహించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగుతాయని అన్నారు. ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయని అన్నారు. చండీ హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా కానీ అదే రోజు గానీ రూ. 2516 లు చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామాలు నమోదు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్630348458 ల వారికి సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు.

## సుభద్రమ్మ సేవలు చిరస్మరణీయం



**గార్ల, నవభూమి, ఆగస్టు 8:** నమ్మిన కమ్యూనిస్టు సిద్దాంతం తో పార్టీ పురోభివృద్ధితో పాటు నిరంతరం ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ అమరత్వం పొందిన సిపిఎం పార్టీ నాయకురాలు, మాజీ ఎంపిటిసి అలవాల సుభద్రమ్మ సేవలు చిరస్మరణీయమని పార్టీ సీనియర్ నాయకుడు కందునూరి ఈశ్వర లింగం అన్నారు. గార్ల మంగపతిరావు భవనంలో శుక్రవారం సుభద్రమ్మ ఐదవ వర్ధంతి వేడుకలను పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుభద్రమ్మ ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వీరస్వామి, నాగమణి, లోకేశ్వర రావు, మౌలానా, శ్రీను, రామకృష్ణ, వీరభద్రం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులవ్వాలి: చీఫ్ విజిలెన్స్ అధికారి బాదావత్ వెంకన్న




**రుద్రంపూర్ ఆగస్టు 8 నవభూమి:** బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ అధికారి బాదావత్ వెంకన్న అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఆయన పర్యటించారు. సింగరేణి నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పూల మొక్క, శాలువాతో ఘనంగా స్వాగతించారు. కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి, కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో బాదావత్ వెంకన్న సమీక్ష నిర్వహించారు..

## సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించాలి

**రుద్రంపూర్ ఆగస్టు 8 నవభూమి:** ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సూచన మేరకు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్ నందు సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. సివిల్ డిపార్ట్మెంట్ డివైస్ సి రాజారాం కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, టి వెంకటేశ్వర్లు బాబు శ్రీపాల్ రెడ్డి, భానుకమల్, ఐ శ్రీనివాస్, తాళ్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది



# ధార్మికతతోనే సమాజ సంస్కరణ సాధ్యం

■ జేఐహెచ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షిరిల్ జఫర్





**కొత్తగూడెం ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** భౌతిక వాద దృక్పథంతో నేడు సమాజంలో మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయి అని జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షీరుల్ జఫర్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం మదువన్ కన్వేషనల్ హాల్ లో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం ఎంతగా అభివృద్ధి చెందిన సమాజం లో చెడులు కూడా అంతే వేగంగా సమాజం వినాశం వైపు కొనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంచి నీళ్ళు లభించడం చాలా కష్టం. కానీ మద్యం ఏరులై పారుతుంది. వివాహ బంధాలు విచ్చిన్నం అవుతున్నాయి.

**ఆన్లైన్ వ్యవస్థ నేడు యువతను చెడు నడత వైపు:**

స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ 80 శాతం మంది పేదరికం లో ఉండడం సిగ్గుపడాల్సిన విషయం.. దీనికి కారణం ప్రజా సేవ పేరుతో నేడు రాజకీయ నేతలు అధిక శాతం ధనవంతులే. స్వార్థ పరులే, జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తలు సమాజ సంస్కరణ కోసం కృషి చేయాలని కోరారు. దేవుడు ఉన్నాడు అని ఆయన ఒక్కడని నమ్మే ముస్లింలు కుల మతాలకు అతీతంగా సమాజం లోని చెడును దూరం కోసం కృషి చేయడమే నిజమైనా దైవ భక్తి అని అన్నారు. సమాజం లోని ప్రతి రంగంలో ముఖ్యం గా పేదరికానికి దిగువ నున్న వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఫహీముద్దీన్, జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు షారుఖ్ యజ్దానీ, జహంగీర్ షరీఫ్, రబ్బానీ, అబ్దుల్ బాసిత్, ఆబీద్, షేహనాజ్, సఫూరా, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# సోదరీ సోదరుల అనుబంధం రక్షాబంధనం





**ఖమ్మం నవభూమి ఆగస్టు 7:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధనం ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు రక్షాబంధన్ తయారీ రాఖీ తయారీ పోటిని నిర్వహించారు గెలుపొందిన తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాన్ని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఆయన విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని మిఠాయిలు తిని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఉత్సవమని అన్నారు ఇంటి ఆడపడుచు ఆయన చెల్లెలికి అన్న సర్వదా రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఉండాలని కోరుకోవడమే ఈ రక్షాబంధన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధనం అనేది కుటుంబంలోని అక్క తమ్ముడు అన్నా చెల్లెలు వారి యొక్క అనుబంధాలు ప్రేమలకు గుర్తని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల %జఱఅఎవ% ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జవహర్ లిఫ్ట్ ఎత్తిపోతల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 8:** ఈనెల 10వ తేదీ ఆదివారం జరగనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ భూమిపూజ కార్యక్రమానికి మండలంనుండి వేలాదిగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలుహాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లువేమిరెడ్డిసుధాకర్రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో శుక్ర వారం జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మధిర,ఎర్రుపాలెం మండ లాలకు నాగార్జునసాగర్ జలాలు,జవ హార్ ఎత్తిపోతల పథకం ద్వారా అందించేందుకు భట్టి విక్రమార్క కృషి చేశారన్నారు.మండల ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు మూడవ జోన్ నుండి రెండవజోన్ కు మార్పుచేయడంతో తీరని నున్నాయన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎందరో రాజకీయ నాయకులు చేయాల నుకున్నాచేయలేని అపర భగీరథ ప్రయ త్నం భట్టి విక్రమార్కసాధించారని అన్నా రు.భట్టి విక్రమార్క మనసులో పుట్టిన ఆలోచన కార్యరూపం దాల్చి జవహర్ ఎత్తిపోతలపథకం ద్వారా మనందరి కలలుసాకారంకాబోతున్నయనిఅన్నారు.సాగర్ జలాలు 3వ జోన్ నుండి రెండవ జోన్ కు మార్చి వైరా నదిపై వంగవీడు గ్రామం వద్ద 630 కోట్ల రూపాయలతో మూడు పంప్ హౌస్ లతో(ఎత్తి పోతల) పథకానికి భట్టి విక్రమార్క ఈనెల10వ తేదీన ఆదివారంఉదయం10 లకు శంకుస్థాపన,భూమిపూజా నిర్వహించి పనులు ప్రారంభిస్తారని సుధాకర్ రెడ్డి తెలిపారు.వైరా నదిపై వంగవీడు గ్రామం వద్ద చెక్ డ్యామ్ నిర్మాణం చేసి అక్కడి నుండి మైలవరం బ్రాంచ్ కెనాల్ నరసింహపురం గ్రామం వద్ద నాగార్జున సాగర్ మెయిన్ కెనాల్ కు ఒక లిఫ్ట్ (ఎత్తిపోతల పథకం)ద్వారా పంపింగ్ చేస్తారనితెలిపారు.రెండువ లిఫ్టు ఎర్రు పాలెం మండలం జమలాపురం మేజర్ గుంటుపల్లి గోపవరం వద్ద ఎన్ఎస్పి కెనాల్ లో పంపింగ్ చేస్తారు.మూడవ లిఫ్టు మధిర మండలం నాగవరప్పాడు గ్రామం వద్ద ఎన్ఎస్పి కెనాల్ లో పంపింగ్ చేస్తారని తెలిపారు.భూమిపూజా కార్య క్రమానికి ఎర్రుపాలెం మండలం నుండి పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో రైతులు తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ,కిసాన్ కాంగ్రెస్ బాధ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,చావా రామకృష్ణ,శీలం శ్రీనివాస్ రెడ్డి,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అను మోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణ రావు,పంబి సాంబశివరావు,కడియం శ్రీని వాసరావు,కంచర్ల వెంకట నర్సయ్య,వెన్న పూస కృష్ణారెడ్డి,శీలం వెంకటరామిరెడ్డి,షేక్ ఇస్మాయిల్,గుర్రాల పుల్లారెడ్డి,మొగిలి అప్పారావు,రాజీవ్ గాంధీ,దేవరకొండ అనిల్,పసుపులేటి వెంకటనారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు,బాబురావు, పిచ్చిరెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,జానీ భాష, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులుగా జూపాటి శ్రీనివాస్ రావు





**ఏనుకూరు నవభూమి ఆగస్టు 8 :** నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడుగా జూపాటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఏనుకూరులో ఆ సంఘం జిల్లా బాధ్యులు నంద్యాల నరసింహారావు రావులపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జూపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులుగా రావులపాటి నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా కొంగర వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా కుదురుపాక నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శిగా నిడిగొండ రమేష్ ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబు ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుదురుపాక దర్గయ్య కుదురుపాక వెంకటేశ్వర్లు మండల నాయకులు ఉప్పెర్ల సాయి భార్గవ్ మంచి కంటి వెంకటనారాయణ గురజాల నరసింహారావు సుంకర వెంకటేశ్వర్లు పిల్లుట్ల రంజిత్ కుమార్ పులుగు పాటి వెంకటేశ్వర్లు జినుగుపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ మౌజన్ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లాలలోని వక్ బోర్డ్ ఇన్స్పెక్టర్లకు అందజేయాలన్నారు. కాగా అమీర్ ఖాద్రి మాట్లాడుతూ ఇమామ్, మౌజన్ల ఇన్కమ్ సర్టిఫికెట్ అందజేయాలని మరిన్ని వివరాల కోసం అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాద్రి ని 8499882786 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిసార్,సయ్యద్ ఫైజుద్దీన్, జమాల్, హమీద్, బాబు జాని ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొత్తగూడెంలో ఉచిత గుండె సంబంధ మెగా ఆరోగ్య శిబిరం

**కొత్తగూడెం ఆగస్ట్ 8 నవభూమి ప్రతినిధి:** క్లినికల్ డైరెక్టర్ కార్డియాలజీ హెడ్, కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్ డాక్టర్ వి. సూర్య ప్రకాశ రావు ఎండి, డీ.ఎం (పి.జి.వి.ఎమ్.ఈ.ఆర్, చండీగడ్), ఎఫ్.వి.పి.సి, ఎఫ్.ఏ.ఎస్.పీ.ఏ.ఐ. ఎఫ్.ఐ.ఎస్.పీ అంతర్జాతీయ సి.టి. ప్రొక్టర్ (ఐ.జె.సి.టి.డ్ వ్యవస్థాపక సభ్యులు) ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె సంబంధ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కేసీ ఓ ఏ క్లబ్ లో దీన్ని నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గౌరవ అతిథులు, ప్రత్యేక అతిథులు డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్ (ఐ.ఎం.ఏ అధ్యక్షుడు,) అధ్యక్షుడు, ఐ.ఎం.పి, కొత్తగూడెం డాక్టర్ ఎ. నాగరాజు డాక్టర్ సి.ఆర్.పి.ఎస్. కృష్ణ కలెక్టర్ జితేష్ వి.పాటిల్, వి. పాటిల్, ఎస్పీ బి. రోహిత్ రాజు, డాక్టర్ ముక్కంటేశ్వర రావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ సాషా పాల్గొంటారు.

**క్యాంప్ షెడ్యూల్:** ఆదివారం, 10 ఆగస్టు 2025, ఉదయం 8:00 నుండి సాయంత్రం 4:00 వరకు నిర్వహిస్తారు. ఈ వైద్య శిబిరంలో 2డి ఎకో, లిపిడ్ ప్రొఫైల్, కన్సల్టేషన్ ఉంటుంది. రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

# తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావుకు ఘన సన్మానం







**తల్లాడ, నవభూమి, ఆగస్టు 8:** తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు ఎం జె ఎఫ్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావును వారి వివాహ దినోత్సవసందర్భంగా కేక్ కట్ చేయించి వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు. అధ్యక్షులు మాట్లాడుతూ ధారా శ్రీనివాసరావు ఇలాంటి వివాహ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కలకాలం వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీసీఎం జె ఎఫ్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, శీలం వెంకట్ రెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, ఎం జె ఎఫ్ యాచవరపు మురళి, పసుపులేటి నరసరావు, కేతేపల్లి భాస్కరరావు, తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వాసవీ మాతకు లక్ష పుష్పార్చన

**అల్వాల్, నవభూమి ప్రతి నిధి, ఆగస్టు 8 :** అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎన్క్లేవ్ ఫేస్ 2, ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు వాసవి టెంపుల్ రోడ్ లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య పంచసూక్త విధానేన అభిషేకం, అలంకారం, లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం ఆనంద్ బాబు, కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణపై తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ సమావేశం



**తల్లాడ, నవభూమి, ఆగస్టు 8:** తల్లాడ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల ట్రాన్స్ఫోర్ట్ సమావేశంలో ఆగష్టు 11వ తేదీన అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలలో అంగన్వాడి కేంద్రాలలో అల్లిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ వేయటం జరుగుతుంది. వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష తెలియజేశారు. ఆరోజు విద్యార్థులకు తమ వ్యక్తిగత పరిశుభ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలి వివరించి మధ్యాహ్నం భోజనం అనంతరం ఈ మాత్రలను వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఉల్లి పురుగుల మాత్రలు వేసుకోవడం వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని దానివల్ల విద్యార్థులు చదువుల్లో ముందు ఉంటారని మంచి చురుకుతనం కనబరుస్తారని అదేవిధంగా వారిలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఆగస్టు 11వ తేదీ ఈనాడు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొని ఈ నేషనల్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నకుమారి, విద్యాశాఖ నుండి శివ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కోల్ ఇండియా కబడ్డీ పోటీల నిర్వహించాలని వినతి



**రుద్రంపూర్ ఆగస్టు 8 నవభూమి:** రానున్న కాలమంతా సింగరేణి యందు ఆటల పోటీల పండుగ ఉన్నది, కొత్తగూడెం ఏరియా పుట్టిన దగ్గర నుండి కూడా (స్పోర్ట్స్) లో కోల్ ఇండియా పోటీలు నిర్వహించలేదు. ఈ సంవత్సరం కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించుకునే అవకాశం మన సింగరేణికి వచ్చింది. కొత్తగూడెం ఏరియా క్రీడ ప్రదేశాలు మరియు అత్యుత్తమ క్రీడాకారులకు కొదవలేదు కావున వారి సహకారాన్ని తీసుకొని ఈసారి కబడ్డీ పోటీలను మన కొత్తగూడెం నిర్వహించాలి అని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ మరియు వివిధ ఆటల క్రీడాకారులు కోరుచున్నారని, కావున సింగరేణి యాజమాన్యం ఈ యొక్క కబడ్డీ పోటీలు నిర్వహించగలరని ఎండి రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది అందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారు

# ఏఆర్కె టిఫిన్, క్యాటరర్స్ సెంటర్ను ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** అల్వాల్ డివిజన్ కిష్టమ్మ ఎంక్లేవ్ నాగిరెడ్డి కాలనీ చౌరస్తాలో ఏ ఆర్ కె టిఫిన్స్ మరియు క్యాటరింగ్ ను నిర్వాహకులు ఆకుల కొండల్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి శనివారం ప్రారంభించారు